RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 112 | గురువారం 27 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



యువతతో ప్రధాని

## సంభాషణ.. 'ఖేలో ఇండియా డైలాగ్'లో పాల్గొననున్న మోదీ

జాతీయ క్రీడా దినోత్సవం-2026 సందర్భంగా రేపు(బుధవారం) ఉదయం 11:00 గంటలకు 'ఖేలో ఇండియా డైలాగ్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.



2 లో..

కృతి సనన్ రాఖీ యాడ్

## తొలగింపు.. వివాదం నేపథ్యంలో సంస్థ కీలక నిర్ణయం..

బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన రక్షాబంధన్ ప్రత్యేక ప్రకటనపై వివాదం రేకెత్తడంతో జివా సంస్థ వెనక్కి తగ్గింది. కృతి సనన్ నటించిన ఆ ప్రకటనను సంస్థ తాజాగా తొలగించింది.



బ్రో.. కాస్త ఆగు: రాహుల్‌కు

## కంగనా రనౌత్ కౌంటర్

నటి కృతి సనన్ వివాదంలో 'పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు కంగనా రనౌత్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ అధికారిక ఖాతాలో పోస్ట్ అయిన కొన్ని చిత్రాలను ఆమె రీషేర్ చేశారు. మహిళా రిజర్వేషన్, ట్రిపుల్ తలాక్ విషయాల్లో కాంగ్రెస్ వైఖరిని తప్పుపడుతూ ఈ చిత్రాలను బీజేపీ పోస్ట్ చేసింది



నిరసనల్లో ఆస్తులను ధ్వంసం

## చేసే వారిపై కఠిన చర్యలు..

నిరసనలు, అల్లర్ల సమయంలో ప్రభుత్వ లేదా పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పశ్చిమ బెంగాల్ సర్కార్ సిద్ధమైంది. 'పశ్చిమ బెంగాల్ ప్రజా శాంతిభద్రతల నిర్వహణ (సవరణ) చట్టం, 2026'ను అమల్లోకి తెచ్చింది. ఇకపై ప్రభుత్వ లేదా పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి, ప్రభుత్వ ఆస్తులను రక్షించడానికే ఈ 'యాంటీ-గూండా చట్టం'లోని భాగాన్ని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

2



# భారత్ ధర్మశాల కాదు..

- నివసించే హక్కు కేవలం ఈ దేశ పౌరులకు మాత్రమే
- అక్రమ చొరబాట్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలి
- భూ సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం
- సరిహద్దుల్లో ఉన్న అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చలు
- దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలి
- దేశ భద్రతపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు..

పేజీ 2లో

**2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఎదగాలంటే దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇంటెలిజెన్స్ బ్యూరో నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీ కాన్ఫరెన్స్ ముగింపు సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఆ సమావేశంలో అమిత్ షా భవిష్యత్ భద్రతా వ్యూహంపై కీలక సూచనలు చేశారు. వచ్చే 15-20 ఏళ్లలో దేశ భద్రతను ప్రభావితం చేసే పరిణామాలను ఇప్పటి నుంచే అంచనా వేసి వ్యూహాలను రూపొందించాలని భద్రతా, నిఘా సంస్థలను కోరారు.**



2

వందేమాతరం రెండు చరణాలనే

## పాడతాము: కర్ణాటక సీఎం

తమ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇకపై వందేమాతర గేయానికి సంబంధించి రెండు చరణాలనే ఆలపిస్తామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో స్వాతంత్ర్య వేడుకల్లో ఆరు చరణాల జాతీయ గేయం పాడటంపై కూడా సీఎం డీకే శివకుమార్ స్పందించారు. తనకు తెలియకుండానే ఇది జరిగిపోయిందని అన్నారు.


సుస్మితను ప్రశ్నించే హక్కు

## మాకు లేదు: కొండా మురళి



2

సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు.



2

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం.. రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి నుంచి

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్

## ప్రభుత్వం దెబ్బతీసింది



2

కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో 22వా బాధితులతో హరీశ్‌రావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు.



2

ధరణితోనే అనేక భూ

## సమస్యలు.. గత ప్రభుత్వంపై వీహెచ్ ఫైర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రభుత్వ సలహాదారుడు వి.హనుమంతరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(బుధవారం) గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు తెలంగాణ యువకుల మృతి

ఇంటర్నెట్ డెస్క్,

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన యువకులు మృతిచెందారు. ఫ్లోరిడాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నారు. రాహుల్ సుమారు మూడు నెలల క్రితమే అమెరికాకు వెళ్లాడు. ఉన్నత చదువులు లేదా ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం రాత్రి మొత్తం ముగ్గురు స్నేహితులు కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రాహుల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్ మృతితో నవీపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు ఇలా అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు. రాహుల్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# భారత్ ధర్మశాల కాదు..

**నివసించే హక్కు కేవలం ఈ దేశ పౌరులకు మాత్రమే**

**అక్రమ చొరబాట్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలి**

**భూ సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం**


**సరిహద్దుల్లో ఉన్న అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చలు**

**దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలి**

**దేశ భద్రతపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు..**

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఎదగాలంటే దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇంటెలిజెన్స్ బ్యూరో నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీ కాన్ఫరెన్స్ ముగింపు సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఆ సమావేశంలో అమిత్ షా భవిష్యత్ భద్రతా వ్యూహంపై కీలక సూచనలు చేశారు. వచ్చే 15–20 ఏళ్లలో దేశ భద్రతను ప్రభావితం చేసే పరిణామాలను ఇప్పటి నుంచే అంచనా వేసి వ్యూహాలను రూపొందించాలని భద్రతా, నిఘా సంస్థలను కోరారు. అక్రమ వలసదారుల అంశంపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ఈ దేశం ధర్మశాల కాదు. ఈ దేశంలో నివసించే హక్కు కేవలం ఈ దేశ పౌరులకు మాత్రమే ఉంటుంది' అని అన్నారు. అక్రమ చొరబాట్లు దేశ భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వం, జనాభా సమతుల్యతకు కూడా ముప్పుగా మారే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రతా వ్యవస్థలు అక్రమ చొరబాట్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలని సూచించారు. దేశంలోని భూ సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని హోంమంత్రి తెలిపారు. గత ఎనిమిది నెలల్లో సరిహద్దుల్లో ఉన్న అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చలు జరిపిందని, నాలుగు స్తంభాల సరిహద్దు భద్రతా వ్యవస్థను రూపొందించినట్లు చెప్పారు. తక్కువ సమయంలో భారత్‌ను అక్రమ చొరబాట్ల నుంచి విముక్తి చేయడమే లక్ష్యమని అమిత్ షా పేర్కొన్నారు.



# యువతతో ప్రధాని సంభాషణ.. 'ఖేలో ఇండియా డైలాగ్'లో పాల్గొననున్న మోదీ

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

జాతీయ క్రీడా దినోత్సవం–2026 సందర్భంగా రేపు(బుధవారం) ఉదయం 11:00 గంటలకు 'ఖేలో ఇండియా డైలాగ్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్రీడలు, యువ నాయకత్వం, ఫిట్‌నెస్, దేశ నిర్మాణంపై యువతతో చర్చించనున్నారు. 'యువ సంవాద్'లోని కీలక అంశాలపై మాట్లాడనున్నారు. క్రీడా మౌలిక వసతులు, కోచింగ్, స్పోర్ట్స్ సైన్స్‌పై ప్రత్యేక చర్చ నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని రెండు కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు.

**యువ నాయకులు పెరిగేలా..**

యువ నాయకత్వం, స్వచ్ఛంద సేవలను ప్రోత్సహించడం వంటి వాటిపై మోదీ ప్రసంగం ఉండనుంది. భవిష్యత్తు నైపుణ్యాలు, పౌర బాధ్యతపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేయనున్నారు. యువత ఆకాంక్షలు జాతీయ క్రీడా విధానంలో భాగం కావాలని ప్రధాని పిలుపునివ్వనున్నారు. అలాగే 2026 ఒలింపిక్స్ లక్ష్యంగా ప్రతిభావంతుల గుర్తింపు, శిక్షణలపై ఆయన చర్చ నిర్వహించనున్నారు.

**'నషా ముక్త్ యువ' ఉద్యమంపై ప్రత్యేక సంభాషణ**

ప్రధాని మోదీ 'నషా ముక్త్ యువ' ఉద్యమంపై యువతతో ప్రత్యేకంగా సంభాషించనున్నారు. క్రీడల ద్వారా మాదక ద్రవ్యాల వ్యసనాలను రూపుమాపడానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా యువతతో ప్రముఖ భారత క్రీడాకారులు, పతక విజేతలు తమ అనుభవాలను పంచుకోనున్నారు. భవిష్యత్తు నిర్మాణానికి సూచనలు చేయనున్నారు.

# కృతి సనన్ రాఖీ యాడ్ తొలగింపు.. వివాదం నేపథ్యంలో సంస్థ కీలక నిర్ణయం..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన రక్షాబంధన్ ప్రత్యేక ప్రకటనపై వివాదం రేకెత్తడంతో జివా సంస్థ వెనక్కి తగ్గింది. కృతి సనన్ నటించిన ఆ ప్రకటనను సంస్థ తాజాగా తొలగించింది. కృతి ధరించిన దుస్తులపై సోషల్ మీడియాలో విమర్శలు రావడం, అనంతరం నటి కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వివాదాన్ని మరింత పెంచాయి రక్షాబంధన్ నేపథ్యంలో రూపొందించిన ఈ ప్రకటనలో కృతి సనన్ బ్రాలెట్ తరహా బ్లౌజ్ ధరించి కనిపించారు. ఈ ప్రకటనలో కృతి డ్రెస్సింగ్‌పై కొంతమంది సోషల్ మీడియా యూజర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రక్షాబంధన్ వంటి సాంప్రదాయ పండుగకు ఈ తరహా దుస్తులు సరిపోతాయా అంటూ ప్రశ్నలు వచ్చాయి. ప్రకటనలో కుక్కకు రాఖీ కట్టే సన్నివేశం కూడా చర్చకు దారితీసింది. ఈ వివాదంపై నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ స్పందించారు. రాఖీ కట్టే సమయంలో బికినీ లేదా లోదుస్తులు ఎందుకు ధరించాలి అని కంగనా ప్రశ్నించారు. మహిళలకు ఎన్నో రకాల దుస్తులు అందుబాటులో ఉన్నప్పుడు రక్షాబంధన్ ప్రకటన కోసం ఇలాంటి స్టైలింగ్ ఎందుకు ఎంచుకున్నారని కంగనా వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనను కావాలనే వివాదాస్పదంగా రూపొందించారని కూడా ఆమె అభిప్రాయపడ్డారుకంగనా వ్యాఖ్యలతో పాటు సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై కృతి సనన్ కూడా స్పందించింది. మహిళ ఏ దుస్తులు ధరించాలనే విషయంపై సమాజం ఎప్పటికీ తీర్పులు ఇస్తూనే ఉంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. సంస్కృతి, సాంప్రదాయాలు ఒక మహిళ ధరించే దుస్తుల్లో కాకుండా ఆమె హృదయంలో ఉంటాయని కృతి పేర్కొంది. కేవలం దుస్తులను ఆధారంగా చేసుకుని ఒక మహిళకు తన సంస్కృతి పట్ల గౌరవం ఉందా లేదా అని నిర్ణయించడం సరికాదని ఆమె అభిప్రాయపడింది.వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో జువెలరీ బ్రాండ్ జివా తన రక్షాబంధన్ ప్రకటనను తొలగించింది. కృతి సనన్ ప్రకటనపై వచ్చిన విమర్శలు, సోషల్ మీడియా చర్చల మధ్య ఈ నిర్ణయం తీసుకుంది. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగల పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని బ్రాండ్ పేర్కొంది. ఆ గౌరవంతోనే ప్రకటనను ఉపసంహరించుకున్నట్లు తెలిపింది.

# బ్రో.. కాస్త ఆగు: రాహుల్‌కు కంగనా రనౌత్ కౌంటర్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నటి కృతి సనన్ వివాదంలో 'పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు కంగనా రనౌత్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ అధికారిక ఖాతాలో పోస్ట్ అయిన కొన్ని చిత్రాలను ఆమె రీషేర్ చేశారు. మహిళా రిజర్వేషన్, ట్రిపుల్ తలాక్ విషయాల్లో కాంగ్రెస్ వైఖరిని తప్పుపడుతూ ఈ చిత్రాలను బీజేపీ పోస్ట్ చేసింది ఓ చిత్రంలో రాహుల్ గాంధీ 'పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అని చెబుతారు. దానికి ఓ మహిళ 'మరి ట్రిపుల్ తలాక్ సంగతేంటి?' అని ప్రశ్నిస్తుంది. దానికి రాహుల్ 'అది ఓట్ బ్యాంకు కోసంలే.. కానీ పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అని బదులిస్తారు. ఇంకో చిత్రంలో రాహుల్ మళ్లీ 'పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అని చెబుతారు.అప్పుడు చిత్రంలోని మహిళ 'మీ పార్టీ మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఓటు వేసింది కదా' అని ఎద్దేవా చేస్తారు. దానికి రాహుల్ 'అది కూడా ఓట్ గేమే.. అయినా ఆ పితృస్వామ్యాన్ని కూల్చేయండి' అంటూ సమాధానమిస్తారు.. ఇలా మహిళలకు మేలు జరిగే పలు విషయాల్లో కాంగ్రెస్ అడ్డుపడిందని అర్థం వచ్చేలా బీజేపీ పోస్ట్ పెట్టింది.ఈ చిత్రాలను కంగన షేర్ చేసి, 'బ్రో కాస్త ఆగు.. భారత్ మాతాకీ జై' అని క్యాప్షన్ పెట్టారు. రాహుల్ గాంధీ మహిళల పక్షాన ఎప్పుడూ నిలబడలేదని ఆమె పరోక్షంగా విమర్శించారు.

# నిరసనల్లో ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు..

కోల్‌కతా,

నిరసనలు, అల్లర్ల సమయంలో ప్రభుత్వ లేదా పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పశ్చిమ బెంగాల్ సర్కార్ సిద్ధమైంది. 'పశ్చిమ బెంగాల్ ప్రజా శాంతిభద్రతల నిర్వహణ (సవరణ) చట్టం, 2026'ను అమల్లోకి తెచ్చింది. ఇకపై ప్రభుత్వ లేదా పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి, ప్రభుత్వ ఆస్తులను రక్షించడానికే ఈ 'యాంటీ–గూండా చట్టం'లోని భాగాన్ని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 'పశ్చిమ బెంగాల్ ప్రజా శాంతిభద్రతల నిర్వహణ (సవరణ) చట్టం, 2026' ప్రకారం.. నిరసనల్లో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే, జరిగిన నష్టానికి మూడు రెట్లు పరిహారంతో పాటు వడ్డీని కూడా వసూలు చేస్తారు. ఒకవేళ నిందితులు నష్టపరిహారాన్ని చెల్లించకపోతే.. వారి ఆస్తులను జప్తు చేసి (అటాచ్‌మెంట్) వేలం వేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.నష్టాన్ని అంచనా వేయడానికి.. అల్లరిమూకలు, నిరసనకారులు, వారిని ఉసిగొల్పిన వారి (ఇన్‌స్టిగేటర్స్) నుంచి డబ్బును రికవరీ చేయడానికి ఒక ప్రత్యేక 'స్టాట్యుటరీ క్లెయిమ్స్ కమిషన్' పనిచేస్తుంది. డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడులకు పాల్పడితే చట్టపరంగా తీవ్రమైన చర్యలు ఉంటాయి. ఈ కొత్త నిబంధనలను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి నబన్నాలో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు.

# వందేమాతరం రెండు చరణాలనే పాడతాము: కర్ణాటక సీఎం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇకపై వందేమాతర గేయానికి సంబంధించి రెండు చరణాలనే ఆలపిస్తామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో స్వాతంత్ర్య వేడుకల్లో ఆరు చరణాల జాతీయ గేయం పాడటంపై కూడా సీఎం డీకే శివకుమార్ స్పందించారు. తనకు తెలియకుండానే ఇది జరిగిపోయిందని అన్నారు. ఇకపై మాత్రం రెండు చరణాల జాతీయ గేయం ఉంటుందని స్పష్టం చేశారు.వందేమాతరం గేయానికి సంబంధించి రెండు చరణాలే పడాలన్న 1937 నాటి తీర్మానికి కట్టుబడి ఉండాలని గత వారం జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ నిర్ణయించింది. జాతీయ గేయానికి సంబంధించి ఆరు చరణాలు పాడాలనే నిబంధనకు కేంద్రం చట్టరూపం ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుంది.'ఈ దేశంలో భిన్న రకాలు వర్గాలు ఉన్నాయి. కాబట్టి అందరితో కలిసి ముందుకు నడవాలని మేము విశ్వసిస్తాము. మా సిద్ధాంతం అదే' అని ముఖ్యమంత్రి అన్నారు. అందరినీ గౌరవించాలని చెప్పారు. సూర్యచంద్రులు, గాలి, నీటికి ఏ మతమూ లేదని వ్యాఖ్యానించారు. హిందూ వర్సెస్ హిందుత్వవాదంపై జరుగుతున్న చర్చ విషయంలో సీఎం శివకుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# సుస్మితను ప్రశ్నించే హక్కు మాకు లేదు: కొండా మురళి

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు.సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు.కాగా, వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది. అలాగే సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని పీసీసీ నిర్ణయించింది. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసింది: హరీశ్‌రావు

హైదరాబాద్,

కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో 22ఏ బాధితులతో హరీశ్‌రావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు.

**భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారు..**

ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ.. భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22–ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22–ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు.

**అసెంబ్లీ సమావేశాల్లో 22–ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం..**

రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22–ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22–ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆర్‌ఎస్‌దేనని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం.. రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి నుంచి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

'డిజిటల్ అరెస్ట్' పేరుతో 85 ఏళ్ల రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(చీ×ూ) అధికారినంటూ గుర్తుతెలియని వ్యక్తి బాధితుడికి ఫోన్ చేశాడు. ఆయన ఆధార్ వివరాలతో రూ.2.50 కోట్ల మోసం జరిగిందని రిటైర్డ్ ఉద్యోగిని నిందితుడు భయపెట్టాడు. అనంతరం ఈ కేసు నుంచి బయటపడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(=దీ×) వెరిఫికేషన్ పేరుతో నమ్మించి.. తన బ్యాంక్ ఖాతాలో రూ.85.20 లక్షలు జమ చేయాలని బాధితుడికి సైబర్ కేటుగాడు సూచించాడు. నిందితుడి మాటలు నమ్మిన బాధితుడు ఆ మొత్తాన్ని అతను సూచించిన ఖాతాలో జమ చేశాడు.మరో రూ.42 లక్షలు చెల్లించాలని నిందితుడు డిమాండ్ చేయడంతో బాధితుడికి అనుమానం వచ్చింది. దీంతో సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన రిటైర్డ్ ఉద్యోగి.. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్(చీజ=్రా)లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తెలంగాణ సైబర్ పోలీసులు.. కోయంబత్తూరులోని ఓ ప్రైవేటు బ్యాంక్ బ్రాంచ్‌లో నిందితుడి ఖాతాను గుర్తించి, అందులో ఉన్న రూ.85.20 లక్షలను ఫ్రీజ్ చేశారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు ు+జూదీ డైరెక్టర్ శిఖా గోయల్ సూచించారు.

# ధరణితోనే అనేక భూ సమస్యలు.. గత ప్రభుత్వంపై వీహెచ్ ఫైర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రభుత్వ సలహాదారుడు వి.హనుమంతరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(బుధవారం) గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌ను కట్టి ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా మార్చారని తెలిపారు. గాంధీభవన్ కూడా ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయ్యేలా ముఖాముఖీ కార్యక్రమం చేపట్టారని చెప్పారు.

**ఆ భూములపై అక్రమ రిజిస్ట్రేషన్లు**

ఈరోజు ముఖాముఖి కార్యక్రమంలో.. భూములకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా తన దృష్టికి వచ్చినట్లు వీహెచ్ తెలిపారు. పటేల్ పట్వారి విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవన్నారు. గత ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకొచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నాయని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని వి.హనుమంతరావు సూచించారు.

**వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు వ్యతిరేకం..**

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవ్వాలని చూస్తున్నారని వీహెచ్ అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమెరికాలో సాధ్యమని.. భారత దేశంలో కాదన్నారు. ప్రధాని మోదీకి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సంబంధాలు ఉన్నాయని.. అందుకే భారత్‌ను అమెరికాలా చేయాలని మోదీ చూస్తున్నారని అన్నారు. భారత్ సెక్యులర్ దేశమని.. ఇక్కడ వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాధ్యం కాదని చెప్పారు. భారత దేశంలో భిన్న మతాలు, భిన్న కులాల ఉన్నాయన్నారు. కేంద్రం చేస్తున్న క్యాస్ట్ సెన్స్, కులగణనలో బీసీల కాలమే లేదని తెలిపారు. అలాంటిది వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎక్కడిదని ప్రశ్నించారు. 70 శాతం ఉన్న బీసీలకు అన్యాయం చేస్తారా అంటూ నిలదీశారు. ముందు బీసీల సంగతి తేల్చాలన్నారు. 'మేము వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు వ్యతిరేకం' అని స్పష్టం చేశారు. కులగణన పేరుతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న ఓట్లకు, ఈసీ లెక్కలకు తేడా ఉందని వీహెచ్ పేర్కొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న నల్లగొండ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు.




కొండమల్లేపల్లి సాయికృప ఫంక్షన్ హాల్ లోని కమ్మంపాటి శివ అఖిల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో పగిడిమర్రి వెంకటేశ్వర్లు,మారపక గోపాల్, ఖమ్మంపాటి బిక్షం, ఖమ్మంపాటి వెంకటయ్య,సంకబుడ్డి శ్రీను,కమ్మంపాటి యాదయ్య,యూత్ అధ్యక్షులు వేముల యాదగిరి,ఉపాధ్యక్షులు పగిడిమర్రి కిరణ్,యువకులు చంద్రవంక మహేష్,సంకబుడ్డి నరేష్,కమ్మంపాటి ధనుష్,వేముల సతీష్,కమ్మంపాటి నాగరాజ్,ముక్కోజు మల్లిఖార్జున్, చంద్రవంక అంజి,బెల్లి కోటి,మారుపక అర్జున్,ఎంయి శివ తదితరులు పాల్గొన్నారు




సేవ యొక్క ఫలితం సంతృప్తి అంటూ సమాజసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిస్సా గారి జయంతి సందర్భంగా ఆ గొప్ప మానవతామూర్తి సేవలను మనమంతా స్మరించుకుందాం.




నాగార్జునసాగర్ :
రేపు అనగా తేదీ:27-08-2026 గురువారం రోజున సాయంత్రం 04:00 గం"ల నుండి స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు పలు కార్యక్రమాల దృష్ట్యా నియోజకవర్గంలో ఉంటారు ఇట్లు, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్.




మానవత్వమే పరమావధిగా.. పేదలకు సహాయం చేయడమే దైవసేవగా జీవించమని చెప్పిన ప్రవక్త మహమ్మద్ గారి జన్మదిన పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

# ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు

## గురువందన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి





**నల్లగొండ,ఆగస్టు 26 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

నాణ్యమైన విద్య ద్వారానే వికసిత్ భారత్‌కు బలమైన పునాది పడుతుందని, తరగతి గదుల్లో జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించే గురువందన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల గౌరవం మరింత పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దరఖాస్తుల ఆధారంగా ఉపాధ్యాయులను సన్మానించే విధానానికి స్వస్తి పలికి, వారి ప్రతిభకు తగిన గుర్తింపు లభించే వ్యవస్థను తీసుకురావాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన భాస్కర్ యోగి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలను బోధించాల్సిన అవసరం ఉందన్నారు. రామాయణ, మహాభారతాల్లోని విలువలను చిన్నచిన్న కథల రూపంలో విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. సమాజంలో నైతిక విలువలు క్షీణిస్తే దాని ప్రభావం మొత్తం సమాజంపై పడుతుందని, పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో సంస్కారం, విలువల నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థాయి ఉద్యోగ పరీక్షలకు సిద్ధమయ్యే పేద విద్యార్థులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత శిక్షణతో పాటు అధ్యయన సామగ్రిని అందిస్తున్నామని ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తెలిపారు. అణగారిన వర్గాల పిల్లల విద్యాభివృద్ధికి మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తూ గురువు ఔన్నత్యాన్ని మరింత పెంచాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్, రాష్ట్ర బాధ్యులు పర్వతం సంధ్యారాణి, ఇరుగు శ్రీరాములు, కట్టెబోయిన శ్రీనివాస్, కొమిరెల్లి భాస్కర్‌రెడ్డి, కంచనపల్లి విజయ్‌కుమార్, వివిధ మండలాల విద్యాధికారులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా సేవలు ఎనలేనివి

## బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ లో బ్రేడ్స్,పండ్ల పంపిణి

## బేతెస్థ ఫౌండేషన్ చైర్మన్ దుర్గం కరుణ శ్రీ,కో - చెర్మెన్ బిషప్ దుర్గం ప్రభాకర్






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :26 ( అన్వేషనేత్రం):**

సూర్యాపేట బుధవారం 26 :ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూర్యాపేట నందు భారత రత్న సేయింట్ మదర్ థెరిసా స్ఫూర్తితో బేతెస్థ ఆధారము (ఫౌండేషన్ ) చైర్మన్ దుర్గం కరుణ శ్రీ రోగులకు బ్రేడ్ ఫ్యాకెట్స్ (500) మరియు అరటి పండ్లను పెషేంట్ లకు వార్డు వార్డులో తిరిగి పంపిణి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాధలకు, వ్యాధిగ్రస్థులకు అమ్మ అయినా మదర్ థెరిసా జన్మదినం రోజే ప్రతి సంవత్సరం చేయడం నాకు చాలా ఆనందం గా వున్నదని, ఆమె స్ఫూర్తితో ఎన్నో మంచి కార్యక్రమాలు బౌవిషత్ లో తలపెట్టనున్నామని ప్రధాన కార్యదర్శి మీసాల సైదులు అన్నారు ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మథర్ థెరిస్సా సోషల్ ఆర్గనైజేషన్ ( ఏఐ ఎఫ్ యంటి యస్ఓ ) రాష్ట్ర కో - చెర్మెన్ బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మదర్ థెరిసా (ఆగష్టు 26, 1910 - సెప్టెంబర్ 5, 1997), ఆగ్నీస్ గోక్షా బొజాక్షు గా జన్మించిన అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసిని భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ అఫ్ ఛారిటీని భారతదేశంలోని కలకత్తాలో,1950 లో స్థాపించి 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలోనే కాకుండా, ప్రపంచంలోని ఇతర దేశాలలో పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసిందనీ 1970 నాటికి మానవతా వాదిగా, పేద ప్రజల, నిస్సహాయుల అనుకూలురాలిగా అంతర్జాతీయ కీర్తి పొందిందనీ తన మానవ సేవకు గాను 1962లో పద్మశ్రీ పురస్కారమ, 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందిందనీ ప్రపంచం వ్యాప్తంగా ఇంకా ఎన్నో అవాడ్స్ పొందుకున్నారని మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, హెచ్ఐవి/ఎయిడ్స్ (ఎ×ఎ/ూ×ఋూ),కుష్టు,క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను,గృహాలను,ఆహార కేంద్రాలను,బాలల,కుటుంబ సలహా కార్యక్రమాలను,అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించిందనీ ఆమె అనేక మంది వ్యక్తులచే,ప్రభుత్వాలచే,సంస్థలచే ప్రశంసింపబడిందని కొనియాడారు ఈ కార్యక్రమం నకు సహకరించిన హాస్పిటల్ సూపర్ డెంట్ డా పోరిక శ్రావణ్ కుమార్, డాక్టర్లకు నర్సులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ సూపర్ డెంట్ డా. చంద్రశేఖర్,డా. ఐ. కామేశ్వర్,బైరు వెంకన్న గౌడ్, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ జాటోత్ డేవిడ్ రాజు,జాతీయ అవార్డు గ్రహీత దయానంద్ వల్లపట్ల , దుర్గం అంజి, బచ్చలకూరి విక్రమ్, సుధాకర్, పేతురు, అబ్రాహాము తదితరులు పాల్గొన్నారు.




ఈరోజు హైదరాబాద్ మరియు చిట్యాలలో పలు వివాహ, నిశ్చితార్థ, శుభకార్యాల్లో పాల్గొని, నూతన వధూవరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఆత్మీయులను కలుసుకుని, వారి సంతోషాల్లో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది అని గుత్తా అమిత్ రెడ్డి గారు అన్నారు.




మానవాళికి ప్రేమ, శాంతి, కరుణ మార్గాన్ని చూపిన మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మిలాద్-ఉన్-నబి శుభాకాంక్షలు.

## సమస్త మానవాళికి శాంతి, కరుణ, ప్రేమను బోధించిన ముహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక ఈద్ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు??

మీ.
షేఖ్ పర్వజ్ రంగారెడ్డి జిల్లా
కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఆర్థిక-సైనిక చిక్కుముడిలో అమెరికా



అమెరికా మధ్యంతర ఎన్నికలు ఇక ఎంతో దూరంలో లేవు. ఈ ఎన్నికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అగ్నిపరీక్ష కానున్నాయి. ఈ సమయంలో ట్రంప్ విదేశాంగ విధానాల్లో విజయాల కంటే పరాజయాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆర్థిక రంగం లోనూ ఇదే పరిస్థితి. విజయాల కంటే వైఫల్యాలే ఎక్కువగా ఉన్నాయన్న విమర్శలు తీవ్రంగా వస్తున్నాయి. అధిక ధరలతో, ద్రవ్యోల్బణంతో ఇప్పటికే అమెరికా అల్లాడుతుండగా, టారిఫ్‌ల (సుంకాల) విషయంలో ట్రంప్ దూకుడుకు అమెరికా సుప్రీం కోర్టు కూడా ఇటీవల కొంతవరకు అడ్డుకట్ట వేసింది. రెండోసారి అధ్యక్షుడుగా ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరువాత ప్రజాదరణ గత అధ్యక్షులతో పోలిస్తే తక్కువ స్థాయిలోనే ఉన్నట్టు తేటతెల్లమవుతోంది. దీంతో మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఓటమి పాలైతే తాను అభిశంసనకు గురై, చివరకు జైలుకెళ్లే ప్రమాదం రావచ్చన్న భయం ట్రంప్‌కు పట్టుకుంది. ఇప్పటికే అమెరికా చరిత్రలో రెండుసార్లు అభిశంసనకు గురైన ఏకైక అధ్యక్షుడు ట్రంప్‌నే. అయితే ఈ రెండు సందర్భాల్లోనూ సెనేట్‌లో ఆయన నిర్దోషిగా బయటపడడం విశేషం. అందువల్ల నవంబర్ ఎన్నికలు తనకు ఎలాంటి రాజకీయ ప్రమాదాలను తెచ్చిపెట్టగలవో ట్రంప్‌కు తన పార్టీ నేతల కంటే కూడా బాగా తెలుసు. అయితే ఇలాంటి ప్రతికూల పరిస్థితి పూర్తి స్థాయి రాజకీయ విపత్తుగా మారే అవకాశం మాత్రం తక్కువగానే కనిపిస్తోంది.

**'రెడ్ స్టేట్స్'లో ఉండటంతో, ఆ పార్టీ స్వల్ప మెజారిటీని కొనసాగించే అవకాశం ఉంది. అయితే ప్రతినిధుల సభలో (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) రిపబ్లికన్లకు ఉన్న స్వల్ప మెజారిటీ మాత్రం కోల్పోయే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 2025 జనవరిలో రెండోసారి శ్వేతభవనం లోకి అడుగుపెట్టిన డొనాల్డ్ ట్రంప్ తాను ప్రపంచానికి శాంతి స్థాపకుడిగా వ్యవహరిస్తానని హామీ ఇచ్చారు.**

కానీ గత 15 నెలల్లో ఆయన విదేశాంగ విధానంలో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నారు. ముఖ్యంగా నోబెల్ శాంతి బహుమతిపై అత్యంత ఆసక్తి చూపించడం, తనకే ఆ బహుమతి రావాలని ప్రకటించడం వివాదాస్పదమైంది. గాజా యుద్ధానికి తానే ముగింపు పలికానని, భారత్‌పాకిస్థాన్ మధ్య సంఘర్షణలు యుద్ధంగా మారకుండా అడ్డుచక్రం వేశానని పదేపదే గొప్పలు చెప్పుకున్నారు. దీనిపై అంతర్జాతీయ స్థాయిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఏదేమైనా మధ్యంతర ఎన్నికలకు ముందు ట్రంప్ ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక విదేశాంగ సవాళ్లు రిపబ్లికన్ పార్టీకి కీలక పరీక్షగా మారనున్నాయి. ాాశ్రీంశీ =ఘుఃు – అభివృద్ధికి అడవులు ఆటంకమా? తనకు తాను శాంతి స్థాపకుడిగా ప్రకటించుకున్న ట్రంప్ కోరి ఇరాన్‌తో యుద్ధానికి పాల్పడటం, అదీ తన మిత్రుడైన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రోద్బలంతో యుద్ధాన్ని మరింత తీవ్ర స్థాయిలో కొనసాగిస్తుండడం ట్రంప్ చేస్తున్న ఘోరమైన అపరాధంగా ప్రపంచ దేశాలు ఎండగడుతున్నాయి. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై , ఆ దేశం అణు ఇంధన శుద్ధి కేంద్రాలపై బాంబు దాడులు ప్రారంభించిన నాటినుంచి ఇరాన్ తీవ్రంగా ప్రతిఘటించడం ట్రంప్‌ను అయోమయానికి గురిచేస్తున్నాయి. అంతేకాకుండా హర్మూజ్ జలసంధిద్వారా నౌకల రాకపోకలను అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించడమే కాదు, అలా చేస్తుండడం ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభానికి దారితీసింది. కానీ హర్మూజ్ జలసంధి తమ భూ భాగమన్న వాదనను ట్రంప్ గత ఆదివారం నుంచి తెరపైకి తీసుకు వచ్చారు. దీనికి ఇరాన్ తీవ్రంగా స్పందించి హర్మూజ్ జలసంధి తమ అధీనంలోనే ఉందని నౌకల రాకపోకలు లేకుండా ఏనాడో తాము జలసంధిని మూసివేశామని ఇరాన్ ప్రకటించింది.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

వాషింగ్టన్ :

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

న్యూఢిల్లీ:

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

ఎంఎస్‌ఎంఇలకు మద్దతును పెంచాయి


రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్‌ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్‌ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్‌ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.






మానవాళికి ప్రేమ, శాంతి, కరుణ మార్గాన్ని చూపిన మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మిలాద్-ఉన్-నబి శుభాకాంక్షలు.




ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే పవిత్రమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా, ముస్లిం సోదర సోదరీమణులకు శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలు బోధించారని, ఆయన సందేశం అందరికీ స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. హజ్రత్ మహమ్మద్ జీవితం నుండి స్ఫూర్తిని పొందుతూ, పరస్పర సామరస్యంతో జీవిస్తూ దేశ పురోగతి కోసం నిరంతరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం అందరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని నింపాలని ఆకాంక్షించారు.





మానవ సేవే - మాధవ సేవ అని నమ్మి తన జీవితాన్ని మొత్తం సేవకే అంకితం చేసిన మాతృమూర్తి మదర్ థెరిస్సా గారి జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు.

మీ
మాదాసు నరసింహ
వీరన్న యువసేన నాయకుడు




సామాజిక సేవకురాలు, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత, భారతరత్న మదర్ థెరీసా గారి జయంతి సందర్భంగా ఆమె పవిత్ర స్మృతికి తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి చింతల నిర్మలా రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.కరుణ, ప్రేమ, సేవాభావాలకు ప్రతిరూపంగా నిలిచిన ఆ మాతృమూర్తి జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి, నిరుపేదలు, అనాథలు, అభాగ్యుల జీవితాల్లో ఆశా కిరణంగా నిలిచారని మదర్ థెరీసా గారి సేవలను స్మరించుకున్నారు.




సామాజిక సేవకురాలు, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత, భారతరత్న మదర్ థెరీసా గారి జయంతి సందర్భంగా ఆమె పవిత్ర స్మృతికి సాశ శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఘనంగా నివాళులర్పించారు.కరుణ, ప్రేమ, సేవాభావాలకు ప్రతిరూపంగా నిలిచిన ఆ మాతృమూర్తి జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి, నిరుపేదలు, అనాథలు, అభాగ్యుల జీవితాల్లో ఆశా కిరణంగా నిలిచారని మదర్ థెరీసా గారి సేవలను స్మరించుకున్నారు.

## మానవతే మహా మతం..మిలాద్ వేళ రక్తదానం.. యువత సేవాభావంతో ముందుకు రావాలి: డీఎస్పీ శివరాం రెడ్డి



**నల్గొండ, ఆగస్టు 26 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

పండుగ వేళ సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. ఒకరు చేసే రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని, యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. మిలాద్-ఉన్-నబి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక క్లాక్‌టవర్ సెంటర్‌లో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ శివరాం రెడ్డి, మిలాద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మసీయుద్దీన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పండుగ వేళ మానవతా దృక్పథంతో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తం అత్యవసరమైన సమయంలో ఒక్కరి దానం మరొకరి జీవితాన్ని నిలబెట్టగలదని పేర్కొన్నారు. యువత సేవాభావంతో ముందుకొచ్చి రక్తదానంలో భాగస్వాములు కావాలని కోరారు. మిలాద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మసీయుద్దీన్ మాట్లాడుతూ శాంతి, కరుణకు ప్రతీక అయిన మిలాద్-ఉన్-నబి సందర్భంగా ప్రతి ఏటా మానవతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, సీపీఎం నాయకుడు సయ్యద్ హాశం, మిలాద్ కమిటీ కార్యదర్శి సయ్యద్ హబీబుద్దీన్, సీపీఎం నాయకుడు ఎం.డి. సలీమ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘాల అధ్యక్షుడు కె. శివకుమార్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాద్రీ, గౌస్ మోహియుద్దీన్ హాశం, ముహీతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

**ప్రవక్త మహమ్మద్ ప్రేమ, శాంతి, సోదరభావ సందేశాలతో మార్మోగిన పురవీధులు: డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ అమేర్**

నల్లగొండ,ఆగష్టు 26 (అన్వేషనేత్రం ప్రతినిధి): ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో మిలాద్ జూలూస్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు సల్మాన్ ఖాద్రి నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీని ముఖ్య అతిథులు నల్లగొండ డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ (అమేర్), వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. దర్గా మెట్ల వద్ద ప్రారంభమైన ర్యాలీ గడియారం సెంటర్, ఆర్పీ రోడ్డు, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, ఓల్డ్ సిటీ చౌరస్తా, గంజ్ బజార్ మీదుగా సాగి తిరిగి దర్గా మెట్ల వద్ద ముగిసింది. హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రముఖ నాత్ గాయకులు ర్యాలీలో పాదయాత్ర చేస్తూ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను చాటుతూ నాత్ గీతాలు ఆలపించారు. వారి గానంతో పట్టణంలోని ప్రధాన వీధులు మార్మోగాయి. భక్తులు స్వీట్లు పంచుకుంటూ ఆనందోత్సాహాలతో మిలాద్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం దర్గా మెట్ల వద్ద సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పట్టణ ప్రధాన వీధులు మిలాద్ సందడితో కళకళలాడాయి. ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో మిలాద్ జూలూస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆబేద్, సలహాదారు ఎం.డి. కలీమ్ ఖాన్, మిలాద్ కమిటీ అధ్యక్షుడు మసి ఉద్దీన్, కార్యదర్శి అబిద్, సీపీఎం సీనియర్ నాయకుడు హాశం, సలీం, శాంతి కమిటీ సభ్యులు, ఎంఐఎం సీనియర్ నాయకులు ఖాజా గౌస్ మొహియుద్దీన్, విద్యార్థి సంఘం నాయకుడు కట్టెల శివ, బీఆర్ఎస్ నాయకుడు జమాల్ ఖాద్రి, సీపీఎం నాయకుడు దండంపల్లి సత్తయ్య, కమిటీ సభ్యులు సుపియన్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.





ఈరోజు 26.08.2026 బుధవారం రోజున గౌరవ మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ గారి పర్యటన వివరాలు

ఉదయం 10.30 నిమిషాలకు రామయంపేట్ పట్నంలో బేకరీ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు ఉదయం 11 :00 గంటలకు నిజాంపేట్ మండలం చౌకత్ పల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ నిర్మాణం కోసం గ్రామ ప్రజలు నిర్వహించే భూమి పూజలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 12:00 గంటలకు మెదక్ పట్టణంలో మార్కెట్ యార్డులో మెదక్ మండలం మండల అధ్యక్షుడు నాగరాజు వాళ్ల సోదరుడు నీ బాలాజీ ఫర్టిలైజర్ షాప్ ను ప్రారంభిస్తారు.

కావున

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ మిత్రులు హాజరు కావలసిందిగా కోరడమైనది.

ఇట్లు

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మెదక్

## జర్నలిస్ట్స్ యూనియన్ నేత విరాహత్ అలీని పరామర్శించిన పలువురు ప్రముఖులు



ఇటీవల మాతృ వియోగానికి గురైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయుడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీని బుధవారం రోజు గజ్వేల్ పట్టణంలోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలిసి పరామర్శించారు. ఎమ్మెల్సీ కోదండరాం, తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.వి.శ్రీనివాస్, జనంసాక్షి పత్రిక సంపాదకులు ఎం.ఎం.రెహమాన్, ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, చీవషం ఛానెల్ ఎడిటర్ అజిత, టీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకురాలు, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఉపాధ్యక్షురాలు అత్తలూరి అరుణ, టీయుడబ్ల్యూజే మహిళా విభాగం కన్వీనర్ కళ్యాణం రాజేశ్వరీ, హైదరాబాద్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీస్ జేఏసీ నాయకులు సూరజ్, గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవి, తెలంగాణ సర్జన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ లింగం, టీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు వెలిజాల చంద్రశేఖర్, వరంగల్ సీనియర్ పాత్రికేయులు కొండల్ రావు, రజినీకాంత్ లతో పాటు ఆయా జిల్లాలకు చెందిన జర్నలిస్టులు విరాహత్ అలీని పరామర్శించి ఓదార్చారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం





నందికొండ మున్సిపాలిటీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుచున్నది. లి6వ వార్డు ప్రజలతో పాటు నందికొండ మున్సిపాలిటీ ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానితులు.లిప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి

ఈరోజు తేదీ: 26-08-2026

తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన ఏకు పద్మ వెంకటరెడ్డి గారి కుమారుడు మహేందర్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు.అనంతరం తొర్రూరు మండల కేంద్రానికి చెందిన పైండ్ల శైలజ గారి కుమారుడు చంద్రశేఖర్ గారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరటి యాకూబ్ రెడ్డి గారు, పెదగాని సోమయ్య, హనుమాండ్ల నరేందర్ రెడ్డి,



ఎక్కటి నాగిరెడ్డి, చెర్లపాలెం మాజీ సర్పంచ్ బెరెల్లి గోపాల్ రెడ్డి గారుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. నూతన వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

# మిలాద్-ఉన్-నబి కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్: నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రోడ్‌లో జూబ్లీ హోటల్ వద్ద నిర్వహించిన మిలాద్-ఉన్-నబి కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి, సోదరభావం, మానవతా విలువలు సమాజానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు. మత సామరస్యం, పరస్పర గౌరవం, ఐక్యతను మరింత బలోపేతం చేయడమే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్లు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ ,స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




10 లక్షల సూర్యాపేట జిల్లా జనాభా రైల్వే లైన్ చిరకాల కోరిక ను నెరవేర్చుకుందామని సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష లకి మద్దతుగా తుంగతుర్తి మండల కేంద్రంలో అఖిల పక్షం పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

# మానవత్వం చాటుకున్న డాక్టర్ అలెటి...

పొన్నాల వెంకన్న కుటుంబానికి పరామర్శ, అనంతరం ఆర్థిక సహాయం అందజేత....



తుంగతుర్తి నియోజకవర్గం: అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో అనారోగ్యం తో మరణించిన పొన్నాల వెంకన్న గారి చిత్రపటానికీ నివాళి అర్పించి,వారి కుటుంబానికి 10000 పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించిన పేద ప్రజల పెన్నిధి ..
డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ గారు
పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత



# 3వ డివిజన్‌లో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## డివిజన్ కార్పొరేటర్ పెర్ల మల్లీశ్వరి అశోక్‌చంద్ర

**నల్లగొండ,ఆగస్టు 26 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నల్లగొండ నగరపాలక సంస్థ 3వ డివిజన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లోఓల్టేజీ, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న తీగల సమస్యలను పరిష్కరించాలని డివిజన్ కార్పొరేటర్ పెర్ల మల్లీశ్వరి అశోక్‌చంద్ర కోరారు. ఈ మేరకు తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ నల్లగొండ సూపరింటెండింగ్ ఇంజినీర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. నల్లగొండ రూరల్ సహాయ ఇంజినీర్ పరిధిలోని శేషమ్మగూడెం, జంగాలకాలనీలకు ప్రస్తుతం తిప్పర్తి మండలం రాయినిగూడెం విద్యుత్ ఉపకేంద్రం నుంచి సరఫరా జరుగుతోందని తెలిపారు.





దూరం అధికంగా ఉండటంతో తరచూ సరఫరాలో అంతరాయాలు ఏర్పడి ఒక్కోసారి రోజంతా విద్యుత్ అందని పరిస్థితి నెలకొంటోందన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కేశరాజుపల్లి విద్యుత్ ఉపకేంద్రం నుంచి పాతపల్లి మీదుగా శేషమ్మగూడెం వరకు ఆరు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన 12 కిలోవోల్టుల విద్యుత్ లైన్‌కు వెంటనే అనుసంధానం కల్పించాలని కోరారు. శేషమ్మగూడెంలో నెలకొన్న లోఓల్టేజీ సమస్యను అధిగమించేందుకు 25 కిలోవోల్ట్ సామర్థ్యం గల ఒకే దశ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని గ్రామీణ నీటి సరఫరా విభాగానికి చెందిన మూడు బోరు మోటార్లకు ప్రస్తుతం మూడు దశల విద్యుత్ సరఫరా లోఓల్టేజీతో ఇబ్బందికరంగా ఉందని, వాటి కోసం ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. శేషమ్మగూడెం, జంగాలకాలనీల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్న ప్రాంతాల్లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు దెబ్బతిన్న స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని తెలిపారు. గతంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి పక్కనే ఉన్న పాత స్తంభాలను తొలగించకపోవడంతో రహదారులపై ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోందని, వాటిని వెంటనే తొలగించాలని కోరారు. తిప్పర్తి సహాయ ఇంజినీర్ పరిధిలోని ఎస్టీ కాలనీలో కొత్తగా నిర్మించిన ఇళ్లకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, దెబ్బతిన్న స్తంభాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామీణ నీటి సరఫరా విభాగానికి చెందిన రెండు బోరు మోటార్లకు ప్రస్తుతం రైతుల ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి తాత్కాలికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకున్నారని తెలిపారు. లోఓల్టేజీ కారణంగా రైతులు ఆ కనెక్షన్లను తొలగిస్తున్నందున, నీటి సరఫరా మోటార్లకు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని కోరారు. డివిజన్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కార్పొరేటర్ కోరారు.

# ఈ రోజు నిజామాబాదు జిల్లాలో భీమ్ ఆర్మీ తెలంగాణ స్టేట్ సెక్రటరీ ససాని సంజీవ్ గారు



నూతన జిల్లా కార్యాలయం ప్రారంభించిన శుభ సందర్భంగా వారి కార్యాలయము నకు విచ్చేసి డా. బీ.ఆర్ అంబేద్కర్ గారికి మరియు గౌతమ బుద్ధుని కి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, తదుపరి వారి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా సామాజిక కార్యకర్త ఎవీశ్రాూ నిజామాబాదు జిల్లా అధ్యక్షుడు మల్లాని శివా మాదిగ గారు మరియు హై కోర్టు న్యాయవాది ఎస్.వెంకట్ కుమార్ గౌడ్ గారు,మరియు బి.సి.సంఘం ఉపాధ్యక్షుడు వొల్లెపు రాజు గారు,బండారి శ్రావణ్ కుమార్ గారు, రాజు బొమ్మని గారు తదితరులు పాల్గొన్నారు




మానవాళికి ప్రేమ, శాంతి, కరుణ మార్గాన్ని చూపిన మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మిలాద్-ఉన్-నబి శుభాకాంక్షలు.





సమస్త మానవాళికి శాంతి, కరుణ, ప్రేమను బోధించిన ముహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక ఈద్ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు??
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# మీ ఓటు హక్కు... మీ బాధ్యత!

ఆగస్టు 27న గ్రామ సభ / వార్డు సభ
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=)లో భాగంగా రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో 27.08.2026న గ్రామ సభ / వార్డు సభలు నిర్వహణ.
సభలో ఏం జరుగుతుంది?
ముసాయిదా ఓటర్ల జాబితాలోని అన్ని ఓటర్ల పేర్లను చదివి వినిపిస్తారు జాబితాలో పేరు లేని అర్హులైన పౌరుల వివరాలను పరిశీలిస్తారు
01.10.2026 నాటికి 18 ఏళ్లు నిండే వారు
ఖీశీతీఎ,-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే ఖీశీతీఎ-8 ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చుఅర్హత లేని వ్యక్తుల పేర్లపై ఖీశీతీఎ-7 ద్వారా అభ్యంతరం తెలియజేయవచ్చు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, ధృవీకరణ ప్రక్రియపై అవగాహన కల్పిస్తారు
ఎక్కడగ్రామీణ ప్రాంతాల్లో:సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలోపట్టణ ప్రాంతాల్లో: సంబంధిత పోలింగ్ కేంద్రంలో మీ పేరు ఓటర్ల జాబితాలో ఉందో తెలుసుకోండి తప్పులు ఉంటే సరిదిద్దుకోండి అర్హత ఉంటే ఓటరుగా నమోదు చేసుకోండి
27 ఆగస్టు 2026గ్రామ సభ / వార్డు సభ
మీ ఓటు-మీ హక్కు
మీ భాగస్వామ్యం..ప్రజాస్వామ్యానికి బలం



# మన ఊరు -- మన బాధ్యత.. పచ్చదనం కోసం గ్రామస్థుల స్వచ్ఛంద బాట



**నేరేడుచర్ల మండలం, ఆగస్టు 26: అన్వేషనేత్రం**

పర్యావరణ పరిరక్షణతో పాటు తమ గ్రామాన్ని పచ్చదనంతో నింపాలనే సంకల్పంతో నేరేడుచర్ల మండలం గంటవారిగూడెం గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. సుమారు రూ.40 వేల సొంత నిధులతో అశోక మొక్కలను కొనుగోలు చేసి, గంటవారిగూడెం నుంచి సోమారం ఆర్అండ్‌బీ రోడ్డు వైపు సుమారు కిలోమీటరు మేర రహదారి వెంట మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గ్రామస్థులు స్వచ్ఛందంగా సొంత నిధులు సమకూర్చుకుని పచ్చదనం కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వల్లంచెట్ల లచ్చయ్య, జ్యోతిబాబు, బచ్చలకూరి ప్రకాశ్, తాళ్ల సురేష్‌రెడ్డి, తొట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





**: తుంగతుర్తి నియోజకవర్గం**

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన మందుల ముత్తమ్మ గారు మరణించగా వారి భౌతికయానికి పూలమాలవేసి నివాళు లర్పించికుటుంబాన్ని ఓదార్చిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు



**తుంగతుర్తి నియోజకవర్గం**

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు అనంతారం గ్రామానికి చెందిన శ్రీమతి మాద వీరమ్మ-వెంకన్న గౌడ్ ల కుమార్తె అయిన రిషిత- సందీప్ గౌడ్ గార్ల వివాహ వేడుకకు ముఖ్య అతిథులు గా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన,తుంగతుర్తి శాసనసభ్యులుగౌరవ శ్రీ మందుల సామేలు గారు



రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన కడమంచి వసంత కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులు సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించినప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



**నకిరేకల్ :-**

నకిరేకల్ పట్టణానికి చెందిన చిక్కుల సుధాకర్ గారి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొనీ కుటుంబాన్నిఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు..





**హైదరాబాద్ :-**

బోడుప్పల్ లో జరిగిన గాదె ప్రసాద్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను నిండునూరేళ్ళసుఖసంతోషాతో ఉండాలని ఆశీర్వదించి నూతన వదూవరలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..





**నకిరేకల్-**

నకిరేకల్ పట్టణ వాసి వంటేపాక తిరుపతయ్య గారి స్వగృహంలో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి పండుగ కార్యక్రమానికి హాజరై కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపి అభినదించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు.

# సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి దిగ్భ్రాంతి

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కంటైనర్‌ను ఢీకొన్న ఘటనపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు మంత్రి గారు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి గారు ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాం.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సమావేశం కోసం స్థల పరిశీలన: డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల

హనుమకొండ జిల్లా బాలసముద్రం ఆగస్ట్ 26: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల ఎస్సీ డిపార్ట్మెంట్ సమావేశం కోసం హయ గ్రీవాచారి గ్రౌండ్ స్థల పరిశీలన చేశారు .హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ రెడ్డి గారితో కలిసి, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు ఆరూరి సాంబయ్య, వరంగల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు చిలివేరు శ్రీనివాస్ గార్లతో కలిసి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ స్థల పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీన జరిగే ఎస్సీ డిపార్ట్మెంట్ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు, దళితుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. అందరూ ఐక్యంగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పరశు రామ్, చందు, శ్వేత, కర్నేల్, శ్రీనివాస్, చిరంజీవి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.








RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట





## సాత్విక్ చిరాగ్ శెట్టి జోడీ ఓటమి

బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్?షిప్?లో భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి ద్వయం పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్?లో సాత్విక్-చిరాగ్ శెట్టి జోడీ ఓడిపోయింది. ఈ ద్వయం వరల్డ్ నెం 3 జోడీ లియాంగ్ వి కెన్- వాంగ్ చంగ్ (చైనా)ను క్వార్టర్స్?లో ఢీ కొట్టింది. వరుస సెట్లలో 18-21 9-21 తేడాతో భారత ద్వయం ఓడిపోయింది. దీంతో వరల్డ్ ఛాంపియన్?షిప్స్?లో మూడో పతకం నెగ్గాలన్న సాత్విక్-చిరాగ్ ఆశలు ఆవిరయ్యాయి. సొంత అభిమానుల మధ్య భారీ అంచనాలతో దిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో, భారత జోడీ సాత్విక్ - చిరాగ్, చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్?తో తలపడ్డారు. మ్యాచ్ తొలి సెట్? హోరాహోరీగా సాగింది. తొలి నుంచే ఇరు జట్ల ఆటగాళ్లు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీపడి పాయింట్లు సాధించడంతో ఆట ఉత్కంఠభరితంగా సాగింది. అయితే భారత జోడీ గట్టిగా పోరాడినప్పటికీ, మొదటి సెట్‌ను చైనా ద్వయం 21- 18తో కైవసం చేసుకుంది. దీంతో రెండో సెట్‌లో సాత్విక్ - చిరాగ్ కమ్?బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశించారు. కానీ, మొదటి సెట్ విజయం ఇచ్చిన ఉత్సాహంతో చైనా జోడీ రెండో సెట్ ఆరంభం నుంచే తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. మరింత దూకుడు పెంచి ధనాధన్ షాట్లతో పాయింట్లు సాధించింది. దీంతో చైనా జోడీ వరుసగా రెండో సెట్?ను కూడా సొంతం చేసుకుంది. ఫలితంగా లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్ ద్వయం సెమీఫైనల్?కు అర్హత సాధించడమే కాకుండా, పతకాన్ని ఖాయం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ పతకం తీసుకొస్తుందని అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇలా క్వార్టర్స్?లోనే ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో అభిమానులు నిరాశకు లోనయ్యారు. ఇటీవల సింగపూర్ ఓపెన్ వంటి అంతర్జాతీయ టోర్నమెంట్లలో టైటిల్స్ గెలిచి అద్భుతమైన ప్రదర్శన చేసిన ఈ జోడీ, సొంత గడ్డపై ఓడిపోవడం భారత అభిమానులను నిరుత్సాహానికి గురిచేస్తుంది. కాగా, గురువారం మహిళల సింగిల్స్?లో పీవీ సింధు కూడా ప్రీ క్వార్టర్స్?లో ఓడిపోయింది.

## భారీ స్కోర్ వద్ద భారత్ డిక్లేర్డ్!

### ధ్రువ్ జురెల్ అజేయ శతకం


శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా భారీ స్కోర్ చేసింది. ధ్రువ్ జురెల్(177 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్‌ను భారత్ 503/9 భారీ స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసింది. రిషభ్ పంత్(89 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. తొలి రోజు ఆటలో దేవదత్ పడిక్కల్(193 బంతుల్లో 12 ఫోర్లతో 117) సెంచరీతో చెలరేగగా.. శుభ్‌మన్ గిల్(108 బంతుల్లో 6 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించిన సంగతి తెలిసిందే. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో(4/106) నాలుగు వికెట్లు తీయగా..ప్రభాత్ జయసూర్య కేశర నువాంత్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. లాహిరు కుమారాకు ఒక వికెట్ దక్కింది. అనంతరం శ్రీలంక బ్యాటింగ్‌కు దిగగా 2 బంతులు పడగానే వర్షం అంతరాయం కలిగించింది. ఆ తర్వాత ఆట తిరిగి ప్రారంభం కాగా.. శ్రీలంక 3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 8 పరుగులు చేసింది. లాహిరు ఉడారా(1) ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా.. ప్రభాత్ జయసూర్య(2)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. వర్షం కారణంగా రెండో రోజు 56 ఓవర్ల ఆటనే సాధ్యమైంది. 300/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓవర్‌నైట్ బ్యాటర్ సారాన్ష్ జైన్(6) రెండు పరుగులు మాత్రమే చేసి అసితా ఫెర్నాండో బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దాంతో తొలి రోజు ఆటలో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన రిషభ్ పంత్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. ధ్రువ్ జురెల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. తనదైన శైలిలో చెలరేగిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా పంత్ భారీ షాట్లతో లంకబౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో పంత్ 81 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకోగా.. ధ్రువ్ జురెల్ 97 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. దాంతో భారత్ 419/6 స్కోర్ వద్ద లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో పంత్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. అయితే అతన్ని కుశార నువాంత క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి మానవ్ సుతార్ రాగా.. ధ్రువ్ జురెల్ తన జోరును కొనసాగించాడు. ఆచితూచిన ఆడిన మానవ్ సుతార్(18)ను ప్రబాత్ జయసూర్య కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చగా.. సిరాజ్‌తో కలిసి ధ్రువ్ జురెల్ రెండో సెషన్‌ను ముగించాడు. వర్షం కారణంగా కాస్త ముందుగానే ఈ సెషన్ ముగిసింది.

## పంత్ సరికొత్త చరిత్ర..

భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మరో అరుదైన చారిత్రాత్మక రికార్డును సాధించాడు. విదేశాల్లో లేదా న్యూట్రల్ వేదికల్లో జరిగిన టెస్టుల్లో భారత వికెట్ కీపర్‌గా అత్యధిక పరుగులు సాధించిన లెజెండరీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ పేరిట ఉన్న ఆల్ టైమ్ రికార్డును పంత్ బ్రేక్ చేశాడు. కొలంబో వేదికగా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్ రెండో రోజు ఆటలో పంత్ ఈ ఘనతను నమోదు చేశాడు. ఈ విభాగంలో 2500 పరుగుల మార్కును దాటిన పంత్, ధోనీ సాధించిన 2496 పరుగుల రికార్డును అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ధోనీ 32.84 సగటుతో ఆ పరుగులు చేయగా, పంత్ దాదాపు 42 సగటుతో ఈ మైలురాయిని అందుకోవడం గమనార్హం. ఈ లిస్టులో ఫరూక్ ఇంజనీర్ (1209 రన్స్), సయ్యద్ కిర్మాణి (1109 రన్స్), కిరణ్ మోరే (901 రన్స్) తర్వాతి స్థానాల్లో నిలిచారు.. ఈ రికార్డు నమోదు కావడానికి ఒక రోజు ముందు పంత్ మైదానంలో తీవ్ర గాయానికి లోనయ్యాడు. మొదటి రోజు ఆట మూడో సెషన్‌లో శ్రీలంక పేసర్ లహిరు కుమార వేసిన షార్ట్ పిచ్ బంతిని పుల్ చేసే క్రమంలో పంత్ ఎడమ చేతి మణికట్టుకు గాయం అయింది. నొప్పితో విలవిల్లాడిన పంత్ కు భారత జట్టు ఫిజియో ఐస్ ప్యాక్ పెట్టి కట్టు కట్టినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ తీవ్ర అసౌకర్యంగా అనిపించడంతో 15 బంతుల్లో 3 పరుగులు చేసిన తర్వాత 58వ ఓవర్లో పంత్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు. గాయం తీవ్రత భయపెట్టినప్పటికీ, రెండో రోజు ఉదయం భారత్ ఆరో వికెట్ కోల్పోయిన తర్వాత పంత్ తిరిగి బ్యాటింగ్ కు వచ్చాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## వివాహబంధంతో ఒక్కటైన అర్జున్ రాంపాల్,గాబ్రియెల్లా

బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ మరోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. 'ధురంధర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో విలన్‌గా మరింత గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ రాంపాల్.. తన ప్రియురాలు, మోడల్, నటి గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌ను అధికారికంగా వివాహం చేసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సహజీవనం చేస్తున్న ఈ జంట తాజాగా తమ బంధానికి అధికారికంగా మూడుముళ్ల బంధంతో ముగింపు పలికింది. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌లు ఉత్తర గోవాలోని మపుసా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నట్లు సమాచారం. సాయంత్రం 4 గంటల సమయంలో ఈ జంట కార్యాలయానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. పెళ్లి సందర్భంగా ఇద్దరూ ఎలాంటి హంగూ ఆర్భాటాలకు వెళ్లకుండా చాలా సింపుల్‌గా సాధారణ దుస్తుల్లో కనిపించారు. రిజిస్టర్ మ్యారేజ్ సమయంలో కుటుంబ సభ్యులు, కొందరు స్నేహితులు, అత్యంత సన్నిహితులు మాత్రమే వారితో ఉన్నట్లు సమాచారం. గోవాలో అమల్లో ఉన్న యూనిఫామ్ సివిల్ కోడ్ నిబంధనల ప్రకారం వీరి వివాహం నమోదు చేసినట్లు మపుసా సబ్-రిజిస్ట్రార్ సూరజ్ వెర్నేకర్ వెల్లడించారు.

## స్పిరిట్ కోసం భారీగా పారితోషికం డిమాండ్

### నటి దీపికా పడుకొణెపై ప్రణయ్ ఆరోపణలు

ప్రభాస్ హీరోగా సందీప్ వంగా దర్శకత్వంలో రానున్న చిత్రం 'స్పిరిట్' నుంచి దీపికా పదుకొణె వైదొలగడంపై అప్పట్లో తీవ్ర చర్చ జరిగింది. తాజాగా సందీప్ సోదరుడు ప్రణయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆమె ప్రాజెక్ట్‌ను నుంచి వెళ్లిపోవడానికి కారణాన్ని పంచుకోవడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దీపిక ఈ సినిమా నుంచి వైదొలగడానికి కారణాన్ని ప్రణయ్ వివరించారు. తన డేట్స్ సర్దుబాటు చేయడంతో పాటు దీపిక భారీ పారితోషికం అడిగారని చెప్పారు. అలాగే సినిమా లాభాల్లో 10 శాతం వాటా అడిగారని తెలిపారు. ఈ కామెంట్స్ ఒక్క రోజుల్లోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారాయి. తాజాగా దీనిపై ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేసి తన స్పందనను పరోక్షంగా తెలిపారు. 'ఒక మహిళ ఇలాంటి డిమాండ్‌లు చేస్తే సహించలేకపోతున్నారు. ఆమె నో చెప్పడం వల్ల ఈగో సమస్యలు వచ్చాయి. ఇది కేవలం పురుషాధిక్య అహంకార సమస్య మాత్రమే అని ఇన్‌స్టాలో ఒకరు పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' లో మొదట దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. అయితే ఆ తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి డిమ్రిని తీసుకున్నారు. ఆ సమయంలో దీపిక ఈ కథను లీక్ చేశారనే ఆరోపణలు కూడా వచ్చాయి.



## ఇరుముడి బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్

మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో మంచి జోష్‌లో దూసుకెళ్తుంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనతో భారీ వసూళ్ల దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'ఇరుముడి'కు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే పూర్తి నమ్మకంతో ముందుకు వెళ్లినట్లు సమాచారం. కథ, కాన్సెప్ట్‌పై నమ్మకం ఉన్నప్పటికీ.. ఓటీటీ రైట్స్ విషయంలో సినిమా స్టార్టింగ్‌లో మాత్రం అనుకున్న స్థాయిలో ఆసక్తి కనిపించలేదనే ప్రచారం జరిగింది. ముఖ్యంగా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ తొలుత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్‌పై పెద్దగా ఆసక్తి చూపలేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపించింది. అయినప్పటికీ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా.. కథ, రవితేజ పాత్ర, శివ నిర్వాణ టేకింగ్‌పై ఉన్న నమ్మకంతో ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. సినిమా ప్రమోషన్స్ మొదలైన తర్వాత పరిస్థితులు మారినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ముఖ్యంగా 'ఇరుముడి' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తర్వాత సినిమాపై ఒక్కసారిగా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, ఈ చిత్రంలో రవితేజను ఇంతకుముందెన్నడూ చూడని విధంగా కొత్త తరహా పాత్రలో చూపిస్తున్నారనే విషయం బయటకు రావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు ఈ మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ క్రేజ్‌ను గమనించిన నెట్‌ఫ్లిక్స్.. ఆ తర్వాత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్ కొనుగోలుకు ఆసక్తి చూపినట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు మైత్రీ మూవీ మేకర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఓటీటీ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు ప్రస్తుతం సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434